


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 25 మే 2025 పేజీలు 9


## ఉప్పల్ నియోజకవర్గం

# సమగ్రాభివృద్ధికి కృషి

### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



కాప్రా, మేజర్ న్యూస్: ఉప్పల్ నియోజకవర్గం సమగ్రాభివృ ద్ధికి కృషి చేస్తున్నానని స్థానిక ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఆయన మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ జెర్రీపోతులప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి తో కలిసి భక్షిగూడ, కృష్ణనగర్ కాలనీ లలో రూ 33.50 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడు తూ... డివిజన్ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ, ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానన్నారు. తెలిపా రు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ.. ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తానని తెలిపారు. డివిజన్ అభివృద్ధికి సహ కారం అందిస్తున్న ఎమ్మెల్యేలక్ష్మారెడ్డికి, అధికారులకు, నాయకులకు కార్పొరేటర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం సతీష్, కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి, దేవిరాజ్, బుచ్చిరెడ్డి, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, బాలయ్య గౌడ్, చారి, అంజ య్య గౌడ్, నవీన్ గౌడ్, అమర్నాథ్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ నాయక్, రత్నమాల, ఎల్లప్ప, మరియు బీఆర్ఎస్ నాయకు లు గుమ్మడి జంపాల్ రెడ్డి, నిసార్, అహ్మద్ గోరి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్టళ్లపై కొరడా

- స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న టాస్క్ ఫోర్స్ టీమ్‌లు
- 38 హాస్టళ్లకు షోకాజ్ నోటీసులు
- 7 హాస్టల్ కిచెన్‌లను సీజ్
- రూ. 2,46,000/- జరిమానా విధింపు




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పలు హాస్టళ్లలో టాస్క్ ఫోర్స్ బృాఎందాలు విస్తృాఎతంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. జీహెచ్ఎ ంసీ కమీషనర్ ఆదేశాల మేరకు వివిధ విభాగాల అధికారులతో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ అధికారుల బృాఎందం పలు ప్రాంతాల్లో ఉన్న హాస్టళ్లను శనివారం ఆకస్మికంగా తనిఖీ

మిగతా 2లో

# కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేద్దాం

### ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో మధుయాష్కి గౌడ్, శివసేన రెడ్డి




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల విస్తృాఎతస్థాయి సమావేశాన్ని శనివారం సాగర్ రింగ్ రోడ్ చౌరస్తాలోని వన్ కన్వెన్షన్ లో నిర్వహించడం జరిగింది. టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్బీనగర్ నియోజకవర్గం ఇన్చార్జి మధుయాష్కి గౌడ్ , జిల్లా పరిశీలకులు రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి , ధారాసింగ్ , ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మధు యాష్కీ గౌడ్ , శివసేన రెడ్డి లు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృాఎషి చేయాలన్నారు.

మిగతా 2లో

# లక్ష్యం మేరకు టాక్స్ వసూలు చేయాలి

### అధికారులను ఆదేశించిన కమిషనర్ ఆర్.వి.కర్ణన్




హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):లక్ష్యం మేరకు టాక్స్ వసూలు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం పన్వార్ హాల్ లో టౌన్ ప్లానింగ్ అడిషనల్ సి సి పి, డిప్యూటీ కమిషనర్లు, ఏ.సి.పి లతో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో కమిషనర్ కంటెంప్ట్ కోర్టు కేసుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... బిల్లు కలెక్టర్లు రెసిడెన్షియల్ టాక్స్ తో పాటుగా ట్రేడ్ లైసెన్స్ ఫీజులు కూడా వాసులు చేయాలని డిప్యూటీ కమిషనర్ లను ఆదేశి ంచారు. రెసిడెన్షియల్ నుండి కమర్షియల్ గా మార్చి పన్ను వసూళ్లు చేయాలని కమి షనర్ అధికారులను ఆదేశించారు. సర్కిల్ స్థాయిలో దినం తప్పించి దినం సమీక్ష చేసుకుని టాక్స్ వసూళ్ల లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు.

మిగతా 2లో

# కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేద్దాం

**మొదటి పేజీ తరువాయి :**డివిజన్ల అధ్యక్షులు తో పాటు నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు , బూత్ అధ్యక్షులను కూడా నూతనంగా ఏర్పాటు చేనున్నట్లు పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు.. బూత్ స్థాయి అధ్యక్షులకు పార్టీ పరంగా ప్రాధాన్యత ఉంటుందని వివరించారు. కష్టపడి పనిచేసే వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని వివరించారు. నియోజకవర్గ ఏ బ్లాక్, బి బ్లాక్ అధ్యక్షుల నియామకాలు కూడా ఉంటాయన్నారు. బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, బూత్ స్థాయి అధ్యక్షుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. పార్టీకి సమయం కేటాయించి పనిచేసేవారు ముందుకొచ్చి దరఖాస్తు చేసుకోవాల న్నారు. పార్టీ అన్ని విధాలుగా ఆలోచించి సమర్థులను ఎంపిక చేస్తుందని వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను, పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేలా డివిజన్ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పనిచేయాలని సూచించారు. కార్యక్ర మంలో రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ , కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , రాగుల వెంకటేశ్వర్ రెడ్డి , టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా , టిపిసిసి కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ , మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్ , ముద్దగొని లక్ష్మీ ప్రసన్న , ఎంపీ ఎమ్మెల్యే ఎన్నికల కాంగ్రెస్ పార్టీ చీఫ్ ఏజెంట్ , న్యాయవాది చలకాని వెంకట్ యాదవ్, మహిళా కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి , బోడ రాజశేఖర్, యోగేశ్వర్ రెడ్డి, షేక్ షాకీర్, ఆల వెంకట్ రెడ్డి, బద్రీనాథ్, డివిజన్ అధ్యక్షులు లింగాల కిషోర్ గౌడ్ , శ్రీపాల్ రెడ్డి, శశిధర్ రెడ్డి , కుట్ల నరసింహ యాదవ్ , మంజులా రెడ్డి, బుడ్డ సత్యనా రాయణ, చెన్నగొని రవీందర్, వేణుగోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, గణేష్ నాయక్, పన్యాల జయపాల్ రెడ్డి, రమేష్ నాయక్, కాంగ్రెస్ అధ్యక్షులు శివకుమార్, షేక్ షాకీర్, రఘుమా రెడ్డి, మహిళా నాయకురాలు రజనీరావు , రాజేశ్వరి వసంత, అనసూయ, అమరావతి, రాజిరెడ్డి,కవిత , సాయి నికేష్, వినయ్ పటేల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బృంగి శిరీష్‌కుమార్ పుట్టిన రోజు వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి
- పేదలకు తక్కువ ఫీజులతో మెరుగైన వైద్య సేవలు అందించాలి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీపురం కాలనీ బృంగి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ బృంగి శిరీష్‌కుమార్ పుట్టిన రోజు వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో స్థానిక కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై శిరీష్‌కుమార్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతు బృంగి శిరీష్‌కుమార్ తన ఆసుపత్రిలో పేదలకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలను తక్కువ ఫీజులతో అందించాలని తద్వారా పేదలు, మధ్య తరగతి ప్రజల ఆశీస్సులు అందుకోవాలని సూచించారు. తక్కువ ఫీజులతో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజల మన్ననలు పొందడంతో పాటు బృంగిపేరు ప్రతిష్ఠలు సాధిస్తుందన్నారు. ఆసుపత్రిని పునర్మిర్మాణం చేస్తు నూతనంగా వంద పడకల ఆసుపత్రిగా మార్చడం సంతోషదాయకమని, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి విస్తరణలో భాగంగా పునర్నించిన అదనపు గదులను ఈ సందర్భంగా కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కల్లు విష్ణువర్ధన్‌రెడ్డి, బాకారం నర్సింహ్మారెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్ తిరంగ యాత్రలో కొంపల్లి బీజేపీ నాయకులు

కొంపల్లి, మేజర్ న్యూస్ః ఆపరేషన్ సింధూర్ దిగ్విజయంగా నిర్వహించిన త్రివిధ దళాలకు సంఘీభావంగా శనివారం కుత్బుల్లాపూర్లో బీజేపీ శ్రేణులు తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి బీజేపీ కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్ ఆధ్వర్యంలో కొంపల్లి నుండి భారీగా బీజేపీ నాయకులు, జాతీయ వాదులు బయలుదేరి వెళ్లి తిరంగ యాత్రలో పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ కార్యాలయం నుండి ఐ.డి.పి.ఎల్ చౌరస్తా వరకు తిరంగ యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ ద్వారా పాకిస్తాన్ లోని 11 ఉగ్రవాదుల స్థావరాలను కూల్చివేయడం మన దేశ సైనిక శక్తికి నిదర్శనం అన్నారు. అనంతరం సతీష్ సాగర్ మాట్లాడుతూ దేశ సైనిక ప్రగతి, త్రివిధ దళాల పరాక్రమాలకు పాకిస్తాన్ తోక ముడిచిందని, పహెల్గాంలో భారత మహిళా యాత్రికుల నుదుట సింధూరం తుడిచిన ఉగ్రమూకలకు ఆపరేషన్ సింధూర్ పేరిట దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో త్రివిధ దళాలు ఊచకోత కోశాయని అభినందించారు. ఈ తిరంగ యాత్రలో కుల, మత, జాతి, రాజకీయాలకు అతీతంగా అందరూ పాల్గొనడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు జనార్ధన్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చ నాయకులు సరిత రావు, అసెంబ్లీ కోకన్వీనర్ శివాజీ రాజు, జిల్లా



నాయకులు జీవన్ రెడ్డి, దుర్గా అశోక్, శంకర్ నాయక్, కొంపల్లి పట్టణ నాయకులు మధు, శ్రీనివాస్, మాధురి, నర్సింగ్ రావ్, మహేందర్, ప్రకాష్ రావు, శివాజీ, మహేష్, శేఖర్, మురళీ కృుష్ణ, మధుసూదన్ రెడ్డి, అజయ్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దేవిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన గుంటి జంగయ్య నగర్ కాలనీ వాసులు

## డ్రైనేజీ సమస్య పరిష్కారానికి వినతి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని గుంటి జంగయ్య కాలనీవాసులు కన్న ఆధ్వర్యంలో వనస్థలిపురం డి విజన్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు చింతల రవికుమార్ సహకారంతో శనివారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆసందర్భంగా పలు సమస్యల మీద ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. గత కొన్ని నెలలుగా కాలనీలోని శ్రీ విజయ దుర్గాంబిక దేవాలయం ముందు డ్రైనేజీ పొంగిపొర్లుతుందని, దాని వల్ల దేవాలయంకు వచ్చే భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరి ంచారు. స్పందించిన సుధీర్‌రెడ్డి సంబంధిత వాటర్‌వర్క్స్ అధికారులు శ్రీనివాస్ కు ఫోన్ చేసి వెంటనే అట్టి ప్రాంతంలో పర్యటించి సమస్య పరిష్కారంచేయాలని ఆదేశించారు. అవసరం ఉంటే అకడ ఉన్న డ్రైన్స్ స్థానంలో నూతన పెద్ద డ్రైన్స్ లైన్స్ వేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ బారాస పార్టీ ఉపాధ్యక్షులు ఆనంద్ రాజ్, కాలనీ వాసులు గుంటి బాబూరావు, నర్సింగ్, రజనీకాంత్, సతీష్‌కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యం మేరకు టాక్స్ వసూలు చేయాలి

**మొదటి పేజీ తరువాయి :**డి సి లతో టాక్స్ పై అడిషనల్ కమీషనర్ కూడా రివ్యూ చేయాలని ఆదేశించారు. ఆర్థిక సంవత్సరం చివరి రోజుల్లో వాసులు చేయకుండా నిర్దేశించిన లక్ష్యం మేరకు వసూలు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. అంతకు ముందు కమీషనర్ వివిధ జోన్ లలో ఉన్న కంటెంప్ట్ కేసులకు సరైన రిప్లై ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఒక్కొక్క జోన్ వారిగా కంటెంప్ట్ కేసులు సమీక్షించారు. కోర్టు తీర్పు ప్రకారం గా సరైన రిప్లై ఇవ్వాలని కోరారు. ఈ విషయంలో అవసరమైన సహాయం కొరకు లీగల్ ఓ.ఎస్.డి, అడిషనల్ కమిషనర్ సత్యనారాయణ, సిసిపి శ్రీనివాస్ లను సంప్రదించాలని సూచించారు. కంటెంప్ట్ కేసులు తర్వాత వచ్చే వారంలో రిట్ పిటిషన్ లపై రివ్యూ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో సిసిపి శ్రీనివాస్, అడిషనల్ కమీషనర్లు అనురాగ్ జయంతి, సత్యనారాయణ, వేణు గోపాల్, భూసేకరణ డివ్యూటీ కలెక్టర్ రామ్ నాయక్, ఆడిషనల్ సిసిపి వెంకన్న, లీగల్ ఓ.ఎస్.డి సుధీర్, డివ్యూటీ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ ఏ.సి.పి లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్టళ్లపై కొరడా

**మొదటి పేజీ తరువాయి :**చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరిస్తూ షోకాజు నోటీసులు, కిచెన్ సీజ్ తో పాటు జరిమానాలు విధించారు. ఈ టీమ్ శుక్రవారం నాడు 58 హాస్టళ్లను తనిఖీ చేసి 30 హాస్టళ్లకు నోటీసులు జారీ చేసి, 8 హాస్టల్ కిచెన్ లను సీజ్ చేశారు. అంతేకాకుండా సుమారు 2.45 లక్షల రూపాయల జరిమానా విధించారు. హాస్టల్ నిర్వాహకులు నిబంధనల ప్రకారం కాకుండా తమ ఇష్టానుసారంగా వ్యవహరించడం మూలంగా ప్రజల నుండి ఫిర్యాదులు రావడంతో జిహెచ్ఎంసి కమీషనర్ టాస్క్ ఫోర్స్ బ్యాఎందాలతో ప్రత్యేక డ్రైవ్ ద్వారా నగరంలోని హాస్టళ్లలో తనిఖీలు చేయించారు. హాస్టళ్ల ఆకస్మిక తనిఖీలకు కొనసాగింపుగా 24 మే శనివారం ఎల్బీనగర్ జోన్లోని శ్రీనగర్ కాలనీ, లలిత నగర్, దిల్సుఖ్నగర్ ప్రాంతం, కూకట్పల్లి జోన్లోని కెపిహెచ్ పి, మూసాపేట్ ప్రాంతాలు, శేరిలింగంపల్లి జోన్లోని వినాయక్ నగర్, ప్రగతినగర్లలో ఈ డ్రైవ్ నిర్వహించారు. 60 హాస్టళ్లను తనిఖీ చేసి 38 హాస్టల్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేశారు. 07 హాస్టల్ కిచెన్ లను మూసివేశారు. జీహెచ్ఎంసి చట్టం, 1955 నిబంధనల ప్రకారం బ్యాఎందాలు రూ.2,46,000/- జరిమానా విధించారు.



తెలంగాణ స్టేట్ అడ్వకేట్ జనరల్ ఏ సుదర్శన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, జిహెచ్ఎంసికి సంబంధించిన విషయాలపై ఆయనతో చర్చించారు.

**(హైదరాబాద్ మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి)**

# తిరంగా ర్యాలీని విజయవంతం చేద్దాం




హయత్ నగర్, మేజర్ న్యూస్: సిటిజన్స్ ఫర్ నేషనల్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో నిర్వహించినున్న మనం సైతం దేశం కోసం కార్యక్రమంలో భాగంగా చేపట్టిన స్థిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి పిలువునిచ్చారు. శనివారం ఎల్బీనగర్ నియోజకవర్గం మనసురాబాద్ లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు దిల్సుఖ్నగర్ బస్ స్టాప్ నుండి ప్రారంభమై కొత్తపేట అష్టలక్ష్మి దేవాలయం ఆర్చ్ వరకు ర్యాలీ కొనసాగుతుందని తెలిపారు. ఈ ర్యాలీలో మాది రిటైర్డ్ జవాన్లు, యువత, కార్యకర్తలు, హిందూ బంధువులు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అన్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, మనసురాబాద్, హయత్ నగర్ కార్పొరేటర్లు కొప్పుల నరసింహా రెడ్డి, కళ్లెం నవజీవన్ రెడ్డి, బండారి భాస్కర్, గంగాని శ్రీను, గుండెల కిరణ్ కుమార్, శ్రీధర్ గౌడ్, సురేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దశలవారీగా సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి

### కొలన్ శ్రీనివాస రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : స్థానికంగా నెలకొన్న ప్రతి సమస్యకు దసలవారీగా శాశ్వత పరిష్కారం చూపుతామని కొలన్ శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం 13, 14 డివిజన్లోని పలు రకాల సమస్యలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస రెడ్డి, ఎన్ఎంసి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షబ్బీర్ అలీలు కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధ్యమైనంత తొందరగా ఈ సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి మున్సిపల్ సిబ్బందులు, కుమార్ యాదవ్, శ్రీశైలం యాదవ్, ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిరా, 13 అధ్యక్షులు లింగాల గంగాధర్, 14 డివిజన్ అధ్యక్షులు మామిళ్ళపల్లి శ్రీనివాస్, 12 డివిజన్ అధ్యక్షులు కృష్ణంరాజు, వర్మ రాజు, 14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి, పంగా శ్రీనివాసరావు,నరసింహ యాదవ్, ఈశ్వర్ కిరణ్, శ్రీనివాస్ రాజు (మీసాల రాజు), దుర్గాప్రసాద్, కురమయ్య, రమ (మెడిటేషన్ మాస్టర్), కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీవాసులు, ఇతర కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## భారత సైనికుల త్యాగాలకు గౌరవంగా మియాపూర్ తిరంగా యాత్ర



మియాపూర్,మేజర్ న్యూస్ : ఆపరేషన్ సిందూర్తో భారత సైన్యం చూపెట్టిన పరాక్రమాన్ని, ధైర్య సాహసాలను కీర్తిస్తూ.. భారత సైనిక చర్య విజయానికి మద్దతుగా సిటిజన్ ఫర్ నేషనల్ సెక్యూరిటి శేరిలింగంపల్లి అసెంబ్లీ ఆధ్వర్యంలో మియాపూర్ శివాలయం నుండి ప్రారంభమై మైత్రీనగర్ స్వామి వివేకానంద విగ్రహం వరుకు పెద్ద ఎత్తున 'తిరంగా యాత్ర' కార్యక్రమం నిర్వహించారు. ఈ యాత్ర ద్వారా దేశభక్తిని, సైనికుల పట్ల గౌరవాన్ని, ప్రజల ఐక్యతను మరింత బలోపేతం చేయాలనే సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సినీ నటులు ఆర్ కె నాయడు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కన్వీనర్ రాఘవేందర్రావు, రాష్ట్ర నాయకులు నరేష్, రవీందర్ రావు,పభ్రాకర్ యాదవ్, కేశవ్ రావు,నాగుల్ గౌడ్,బోయిని అనూష మహేష్ యాదవ్,రాధ కృష్ణ, ఎల్లేశ్,రామ రాజు, మనిభూషణ్,డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్, జితేందర్,నాయకులు అనిల్ గౌడ్, మణిక్ రావు,నర్సింగ్ యాదవ్ , వీరు గార్లు, వివిధ సంఘాల నాయకులు, వ్యాపారవేత్తలు, బిల్డర్లు,న్యాయవాదులు,వైద్యులు పాల్గొన్నారు.

## విషయ పరిజ్ఞానానికి ఆధునిక పరిజ్ఞానం తోడైతే ఉత్తమ ఫలితాలు

### – బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి, మేజర్ న్యూస్: 132 – జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న వృ ఎత్యంతర శిక్షణ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ప్రమాణాల పెంపుకై విషయ పరిజ్ఞానానికి, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ వంటి ఆధునిక పరిజ్ఞానాన్ని జోడించినట్లయితే విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దవచ్చన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసుకోకుండా అవసరమైన అన్ని వనరులను వినియోగించుకొని పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చేదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై, ప్రజా ప్రతినిధులమైన మాపై, విద్యార్థుల తల్లిదండ్రులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల్ మండల విద్యాధికారి జెమిని కుమారి, మండల రిసోర్స్ పర్సన్ రమేష్, వివిధ పాఠశాలల హెచ్.ఎం.లు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్లో ముగిసిన వేసవి శిబిరం



హైదరాబాద్,మేజర్ న్యూస్: ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ నిర్వహించిన వేసవి శిబిరం ముగిసింది. సృజనాత్మకత, అభ్యాసం, వినోదంతో నిండిన ఉత్తేజకరమైన సుసంపన్నమైన సమ్మర్ క్యాంప్ 2025ను ముగించింది. ఈ శిబిరం విద్యార్థులలో భారీ విజయాన్ని సాధించింది, యువ మనస్సులను నిమగ్నం చేయడానికి, వారి ప్రతిభను పెంపొందించడానికి రూపొందించిన అనేక రకాల కార్యకలాపాలను అందించింది. సృజనాత్మకతను రేకెత్తించే ఊహాత్మక కథ చెప్పే సెషన్ల నుండి వాల్ హ్యాంగింగ్లు, కీచైన్ తయారీ, బొటనవేలు పెయింటింగ్, క్లే మోడలింగ్ మరియు బాటిల్ పెయింటింగ్ వంటి ఆర్ట్ మరియు క్రాఫ్ట్ వర్క్షాప్ల వరకు, విద్యార్థులు ఆచరణాత్మక అభ్యాస ఆనందాన్ని అన్వేషించారు. ఈ సెషన్లు వారి కళాత్మక వ్యక్తీకరణను పెంచడమే కాకుండా వారి చక్కటి నైపుణ్యాలను కూడా మెరుగుపరిచాయి. ఈ సరదాకి తోడుగా నిప్పులేని వంట తరగతులు జరిగాయి, ఇక్కడ విద్యార్థులు రుచికరమైన మరియు ఆరోగ్యకరమైన వంటకాలను సురక్షితంగా ఎలా తయారు చేయాలో నేర్చుకున్నారు. పజిల్ వర్క్ వంటి కార్యకలాపాలు వారి సమస్య పరిష్కార నైపుణ్యాలను ఆనందదాయకంగా పదును పెట్టడానికి సహాయపడ్డాయి. ఈ శిబిరం అధిక శక్తితో కూడిన జుంబా, ప్రశాంతమైన యోగా మరియు కరాటే మరియు ఆత్మరక్షణపై సాధికారత సెషన్లతో ఫిట్నెస్ మరియు వెల్నెస్ ను కూడా నొక్కి చెప్పింది. విద్యార్థులు ఫిట్గా ఎలా ఉండాలో మాత్రమే కాకుండా సురక్షితంగా మరియు నమ్మకంగా ఎలా ఉండాలో కూడా నేర్చుకున్నారు. విద్యార్థులకు సృజనాత్మక కటకం ద్వారా ప్రపంచాన్ని చూసే అవకాశం కల్పించి, శిబిరం నుండి వారికి ఇష్టమైన క్షణాలను సంగ్రహించే అవకాశం కల్పించిన ఫోటోగ్రఫీ సెషన్ ఒక ప్రత్యేక ఆకర్షణ. ఆక్స్ ఫర్డ్ గ్రామర్ హై స్కూల్లో జరిగిన వేసవి శిబిరం సరదా, అభ్యాసం మరియు ఆవిష్కరణల యొక్క శక్తివంతమైన సమ్మేళనంగా నిరూపించబడింది. ఇది విద్యార్థులకు అద్భుతమైన జ్ఞాపకాలు కొత్త నైపుణ్యాలను మిగిల్చిన ఆనందకరమైన అనుభవాన్ని అందించింది.

## హైదరాబాద్లో ఇండోమాక్ ఆధ్వర్యంలో దక్షిణాది అతిపెద్ద ఇండస్ట్రీయల్ ఎక్స్పో ఘన ప్రారంభం

బంజారాహిల్స్,మేజర్ న్యూస్: హైటెక్స్లో జరుగుతున్న దక్షిణ భారతదేశంలో అతిపెద్ద బీ2బీ ఇండస్ట్రీయల్ మెషినరీ, ఇంజనీరింగ్ ఎక్స్పోను కోయికె కట్టింగ్ అండ్ వెల్డింగ్ ఇండియా లిమిటెడ్ సీఓఓ, డైరెక్టర్ టీ కుమగాయ్ శాన్ ప్రారంభించారు. ఈ మూడు రోజుల కార్యక్రమాన్ని ఇండోమాక్ డైరెక్టర్ మనీష్ సిన్హా నిర్వహిస్తున్నారు. ఈ ఎక్స్పోలో అశ్విని ఇంటిగ్రేటెడ్ టెక్నాలజీస్ డైరెక్టర్ రవి కుమార్, టపారియా టూల్స్ లిమిటెడ్ సీఈఓ వికాస్ శర్మ, క్రైన్స్ ఇన్స్ట్రుమెంట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ పటేల్, హాన్స్పార్క్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అనిల్ గుప్తా, ట్రినిటీ అడ్వాన్స్డ్ సాఫ్ట్వేర్ ల్యాబ్స్ సీఓఓ ప్రవీణ్ రెడ్డి వంటి ప్రముఖులు పాల్గొంటున్నారు. 125కి పైగా దేశ, విదేశీ ప్రదర్శకులు, 750కి పైగా లైవ్ మెషిన్లు, 900కి పైగా బ్రాండ్లతో ఈ ఎడిషన్ విశేషంగా నిలుస్తుందని మనీష్ సిన్హా తెలిపారు. మెషిన్ టూల్స్, రోబోటిక్స్, వెల్డింగ్, ఆటోమేషన్ వంటి ఆధునిక



సాంకేతికతలు ఈ ప్రదర్శనలో ఆకర్షణీయంగా ఉన్నాయి. సుమారు రూ.400 కోట్ల వ్యాపార అవకాశాలతో 18,000 మందికి పైగా సందర్శకులు హాజరయ్యే అంచనా. ఉచిత ప్రవేశంతో ఉదయం 11 నుంచి సాయంత్రం 6:30 వరకు సందర్శించవచ్చు.

## కూకట్పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో టీజేఎఫ్ రజతోత్సవ పోస్టర్ ఆవిష్కరణ..



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ జర్నలిస్టు ఫోరం 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 31న హైదరాబాద్ జలవిహార్ లో జరిగే 25 వసంతాల మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన గోడపత్రికను టీయూడబ్ల్యూజే కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ వద్ద ఆవిష్కరించడం జరిగింది. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్, టియుడబ్ల్యూజే కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుల నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోహీర్ నాగరాజు , సీనియర్ జర్నలిస్టులతో కలిసి ఆవిష్కరించారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఆవిర్భవించిన తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలను ఏకతాటి పైకి తీసుకొచ్చి స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చడంలో కీలక భూమిక పోషించిందని అన్నారు. టీజేఎఫ్ ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ ఆధ్వర్యంలో జరిగే వేడుకలను విజయవంతం చేయాలని జర్నలిస్టు మిత్రులందరికీ పిలుపునిచ్చారు. గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ టియుడబ్ల్యూజే నాయకులు వి భాస్కరాచారి, కైలాష్ నేత, జాషువా, ఆనంద్ రావు, తేళ్ల హరికృష్ణ, దాదే వెంకట్, బొమ్మ గోపి లక్ష్మణ్ గౌడ్, హరికుమార్ చౌదరి, షబ్బీర్, కుల్లరాజు, శ్రీనివాస్ రెడ్డి, హరి, చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE III ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MALKAJGIRI, AT KUSHAIGUDA.
O.S. No. 389 of 2025
Between:
Surynarayana Karri. ...Plaintiff
AND
1. The Thahsildar, Mandal Revenue Office, Alwal Mandal, Medchal-Malkajgiri district.
2. All Concerned. ...Defendants
NOTICE
To,
All Concerned
The above Suit is filed to declare the plaintiff as sole legal heir, as Son of the deceased parents (i.e., I class legal heir) namely Srinivasu Karri and Smt. Kumari Karri, who died on 08-06-2021 and 23-06-2022 respectively, and as brother of the deceased brother (i.e., II class legal heir) namely Kameshwar Rao Karri, who died on 24-11-2024. If any person/persons have any objections may appear before the above Court on 19-06-2025 at 10-30 AM, either in person or through their advocate, failing which the matter will be decided Ex-Parte.
(BY ORDER OF THE COURT)
Place : Malkajgiri,
Dated : -05-2025
K. Govardhan Reddy, Advocate,
H.No.1-6-430/1, zamisthanpur,
Musheerabad, Hyderabad-500020,
(P. No. 98481 38076)
Counsel for Plaintiff

# కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి: టియుడబ్ల్యూజే



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలన్నీ వెంటనే నెరవేర్చాలని టియుడబ్ల్యూజే మల్కాజిగిరి సర్కిల్ అధ్యక్షుడు జార్జ్ విల్సన్, ప్రధాన కార్యదర్శి గడ్డమీది గిరిగౌడ్ లు కోరారు. శనివారం మల్కాజిగిరి చౌరస్తా సమీపంలోని గాంధీ పార్క్ ఆవరణలో గల మల్కాజిగిరి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో టియుడబ్ల్యూజే (టిజెఎఫ్) రజతోత్సవ వేడుకకు సంబంధించిన వాల్ పోస్టర్ ను వారు, స్థానిక జర్నలిస్టులతో కలిసి ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...టీయూడ బ్ల్యూజే (టిజెఎఫ్)ఆధ్వర్యంలో ఈ నెల 31న నిర్వహించ బో యే రజతోత్సవ వేడుకకు జర్నలిస్ట్ లు అందరూ హాజరై విజ యవంతం చేయాలని పిలువునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్, హెల్త్ ఇన్సూరెన్స్ అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఏడాది పాలన ముగిసినా నేటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీకి భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ లకు చేయూతనందిస్తూ మృతి చెందిన జర్నలిస్టు కుటుంబా లకు ఆర్థిక సాయాన్ని అందిం చాలని కోరారు. అదే విధంగా జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్యను అందించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులపై శీతకన్ను వేస్తుందని, ఇకనైనా స్పందించి జర్నలిస్ట్ ల సంక్షేమానికి చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికే యులు బద్దల మురళీకృష్ణ యాదవ్, అక్కల రాజేందర్ గౌడ్, పాండుగౌడ్, చేగుంట నరేష్ బాబు, సాయికిరణ్ గౌడ్, శివగౌడ్ తదితరులు పాల్గొన్నారు

# రజక రిజర్వేషన్ సమితి జిల్లా యూత్ అధ్యక్షులుగా పొలాస సాయి కుమార్

జవహర్ నగర్, మేజర్‌న్యూస్‌: తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మేడ్చల్ జిల్లా యూత్ అధ్యక్షులుగా పొలాస సాయి కుమార్ నియమితులయ్యారు. శనివారం జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ అంబేద్కర్‌నగర్‌లోని రజక కమ్యూనిటీ హాల్లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు గోపి, ప్రధాన కార్యదర్శి కొలిపాక లక్ష్మన్, ఉపాధ్యాక్షులు సాంబరాజు కుమార్‌ల సమక్షంలో జిల్లా యూత్ అధ్యక్షులుగా పోలాస సాయికుమార్, ఉపాధ్యక్షులుగా అర్రొల్ల కన్నయ్యలను ఎన్నుకుని వారికి నియామకపత్రాలను అందజేశారు. ఈపదవి తమకు మరింత బాధ్యత పెంచిందని, రజకుల సంక్షేమానికి కృషి చేస్తామని జిల్లా యూత్ అధ్యక్షులుగా పోలాస సాయికుమార్, ఉపాధ్యక్షులుగా అర్రొల్ల



కన్నయ్యలు హామీ ఇచ్చారు. తమకు ఇంత పెద్ద బాధ్యత అప్పగించిన రాష్ట్ర, జిల్లా కమిటికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సంవిధాన్ లీడర్‌షిప్ సర్టిఫికెట్ అందుకున్న అనీష్ గంగపుత్ర

## సర్టిఫికెట్ అందజేసిన యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయభాను



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : గత మూడు రోజులుగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సంవిధాన్ లీడర్ షిప్ వర్క్ షాప్ శనివారం విజయవంతంగా ముగిసింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కీసర బాల వికాస కేంద్రంలో జరుగుతున్న వర్క్ షాప్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూత్ కాంగ్రెస్ జాతి అధ్యక్షుడు ఉదయభాను హాజరయ్యారు. ఈ సందర్భంగా గత మూడు రోజులుగా వర్క్ షాప్ కు హాజరైన ఖైరతాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనీష్ గంగపుత్ర కు యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయభాను తన చేతులు మీదుగా సర్టిఫికెట్ ను అందజేసి అభినందించారు. అనంతరం జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ.. యూత్ కాంగ్రెస్ నేతలు ఉత్సాహంగా ఈ వర్క్ షాప్ ను విజయవంతం చేశారన్నారు. నేర్చుకున్న అంశాలను రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందేలా చూడాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన యూత్ కాంగ్రెస్ నేతలకు వర్క్ షాప్ సర్టిఫికెట్లను యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ ఖలీద్ తో కలిసి జాతీయ అధ్యక్షుడు అందజేశారు. అనీష్ గంగపుత్ర మాట్లాడుతూ.. రాజ్యాంగ రక్షణ లో ప్రతి ఒక్కరం భాగస్వాములం కావాలని కోరారు. వర్క్ షాప్ ద్వారా యూత్ కాంగ్రెస్ బాధ్యత పార్టీ పట్ల మరింతగా పెరిగిందన్నారు.

# అర్హులైన వారందరికీ 'రాజీవ్ యువవికాస్ పథకం' ఇవ్వాలి : అమీనుద్దీన్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : రాజీవ్ యువవికాస్ పథకంలో సబ్సిడీ రుణం కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల ఎంపికలో నిష్పక్షపాతంగా వ్యవహారించాలని బీఆర్ఎస్ గ్రేటర్ మాజీ కార్యదర్శి అమీనుద్దీన్ కోరారు. శనివారం ఆయన మౌలాలి డివిజన్ కు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులతో మల్కాజిగిరి మున్సిపల్ కార్యాలయానికి తరలి వెళ్ళి ప్రాజెక్ట్ ఆఫీసర్ మల్లిఖార్జున్ ను కలిసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా అమీనుద్దీన్ మాట్లాడుతూ...రాజీవ్ యువవికాసం పథకంలో లబ్ధిదారులను గుర్తించడంలో అధికారులు పార్టీలకతీతంగా నిష్పక్ష పాతంగా వ్యవహారించాలని కోరారు. అధిక శాతం దిగు వ మధ్యతరగతి వారు నివసించే మౌలాలి డివిజన్ లో నిరు ద్యోగ యువకులు ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీరందరికీ లబ్ధి చఘకూరేలా చూడాలన్నారు. లబ్ధిదారులను గుర్తించే ఈ క్రమంలో కేవలం అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గకుండా, అధికారులు సక్రమంగా తమ విధులను నిర్వ హించాలన్నారు. అర్హులైన యువకులు అందరికి బ్యాంకర్స్ లోన్ ఇచ్చేందుకు



స్థానిక అధికారులు కృషి చేయాలని అమీనుద్దీన్ కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు దుంబాల సత్తయ్య, మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షుడు ఆదినారాయణ ముదిరాజ్, సీనియర్ నాయకు లు ఉప్రశీ, సంతోష్ గుప్తా,గణేష్, గౌలీకర్ శైలందర్, రాందాసు రాజు ముదిరాజ్, గౌలీకర్ దినేష్ కుమార్, జానకిరామ్, కాశీయా దవ్, అజర్ తదితరులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక బంధు 'అపర్ణ'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : తెలంగాణ కళాజాగృతి ఫౌండేషన్(వారాసిగూడ) ఆధ్వర్యంలో ప్రముఖ నృత్య సంగీత ఆధ్యాత్మిక గురువు బీకే అపర్ణకు 'సాంస్కృతిక బంధు 'బిరుదును ప్రదానం చేసారు. అపర్ణ జన్మస్థలం పుంగునూరు.తల్లిదండ్రులు లలితాంబ,కృష్ణమూర్తి..అపర్ణ భర్త సత్యం.ఉపాధ్యాయురాలిగా కెరీర్ ప్రారంభించారు అపర్ణ.అనంతరం కళారాధనలోకి వచ్చారు. సంగీత నృత్యగురువుగా మారారు.సామాజిక సేవగా అన్నదానాలు, వస్త్రదానాలు చేసారు.కళాసంస్థలకు ఆర్థిక,హార్థిక సహకారాన్ని అందిస్తున్నారు. పలు కళాసంస్థల ద్వారా 3 నందులు, 10జాతీయ, 5 అంతర్జాతీయ2 తెలుగు బుక్ఆఫ్ రికార్డ్సులో చోటు సంపాదించింది.10బెస్ట్ సర్వీస్ అవార్డులను కైవసం చేసుకున్నారు.ఆధ్యాత్మిక వేత్త గణపతి సచ్చిదానంద స్వామి జన్మదినోత్సవం వేడుకను కళాజాగృతి నిర్వాహకులు పద్మా-వెంకట్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్ సిటీకల్చర్ సెంటర్ కళాభారతిలో నిర్వహించారు. ఈ వేడుకలో అపర్ణ కు సాంస్కృతిక బంధు బిరుదును ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. రసమయి అధినేత డా. ఎంకే రాము ముఖ్యఅతిథిగా హాజరై అపర్ణ సేవలను, వ్యక్తిత్వాన్ని కొనియాడారు.కళాసేవ దైవాన్ని మనకు చేరువ చేస్తుంని, మంచి పనులు సమాజాభ్యుదయానికి దోహదపడతాయని ఎంకే రాము పేర్కొన్నారు. సాంస్కృతిక బంధు అపర్ణ కళాజాగృతి సంస్థనిర్వాహకులు పద్మావెంకట్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# నాలా పనులను ప్రారంభించిన కార్పొరేటర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అశోక్ నగర్ నుంచి చిక్కడపల్లి వరకు నాలా పూడికతీత పనులను హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ప్రారంభించారు. శనివారం ఈ పనులను ప్రారంభించిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. రు.14 లక్షల వ్యయంతో ఈ పూడిక తీత పనులను జిహెచ్ఎంసి ప్రారంభించింది అన్నారు. రానున్న వర్షా కాలాన్ని పరిగణలోకి తీసుకొని ఈ పనులను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. బస్తీలను వర్షపు నీటి బారి నుంచి రక్షించేందుకు గత నాలుగు సంవత్సరాలుగా ఈ పనులు జరుగుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ పవన్, కాంగ్రెస్ నాయకుల ప్రియరాజ్, పూర్ణచందర్, మహేష్, సర్వరాజ్ ,శ్రీనాథ్, జైస్వాల్, భాషా, సందీప్, హితేష్ తదితరులు పాల్గొన్నారు

# ఆలయం అభివృద్ధికి కృషి చేస్తా

## ఎర్రబెల్లి సతీష్ రావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పేర్కొన్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి ఇంచార్జ్ మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు డివిజన్ ఆల్విన్ కాలనీ లోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయం ప్రాంగణంలో బోర్ వెల్ పనులకి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భాస్కర్ రెడ్డి, సమ్మా రెడ్డి, గోపాల్ రెడ్డి, సంబ మూర్తి , ఎండి ఇస్మాయిల్, సాయి గౌడ్, తేజ, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయాలి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మూసాపేట్ చౌరస్తా నుండి ఆంజనేయ నగర్ చౌరస్తా వరకు రోడ్డు విస్తరణలో భాగంగా మూసాపేట్ ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కూల్చిన షాపులకు రోడ్డు విస్తరణకి పోగా మిగిలిన 20 ఫీట్ స్థలంలోనే మళ్లీ అక్కడే వారికి షాపులు నిర్మించడమా లేక ప్రత్యామ్నాయ షాపులు ఏర్పాటు చేసి 8 కుటుంబాలని ఆదుకోవాలని జిహెచ్ఎంసి కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కి మూసాపేట్ కార్పొరేటర్ కొడిచెర్ల

## కార్పొరేటర్ మహేందర్

మహేందర్ వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిహెచ్ఎంసి అధికారులు కనీసం ఎలాంటి ఇన్ఫర్మేషన్ అయినా ఇచ్చి ఉంటే వ్యాపారులకి కొంత ఆస్తి నష్టం వ్యాపారులకు తగ్గేదన్నారు. ఇందిరా గాంధీ బొమ్మ సమీపంలో ఒక ఎనిమిది షాపులు నాడు కేంద్ర మంత్రిగా ఉన్న బండారు దత్తాత్రేయ అన్ని పర్మిషన్లతో షాపులు పెట్టించారని,అక్కడే గత సంవత్సరాలు 15 సంవత్సరాలుగా వ్యాపారం చేసుకుంటున్నటువంటి ఈ కుటుంబాలకు జిహెచ్ఎంసి స్థలం కేటాయించాలని కోరార .రోడ్డు విస్తరణ జరిగినప్పటికీ, రోడ్డు విస్తరణ జరిగినాక మిగిలే 20 ఫీట్స్ ప్రభుత్వ స్థలం అక్కడుంటుందని అక్కడే వీరికి ఉపాధి అందే విధంగా షట్టర్లు నిర్మించాలని కమిషనర్ ని కోరారు, అలా కాకుండా 2008లో అప్పటి డిప్యూటీ కమిషనర్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ వీరికి వేరే జాగాలో షట్టర్లు నిర్మించి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చి దానిని తుంగలో తొక్కారని వారికి గుర్తు చేశారు. కనీసం తమరైన ఈ చిరు వ్యాపారులకు ఏదో ఒక విధంగా ఉపాధి అందే విధంగా షట్టర్లు నిర్మించే ఆలోచన చేయాలని కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో భాసెట్టి నర్సింగ్ రావు , షాపు ఓనర్లు, బిజెపి సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి , కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బోర్డు తిప్పేసిన ప్యూరోపాల్ ఐటీ సంస్థ బాధిత నిరుద్యోగులకు న్యాయం చేయాలి

### ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్

ముషీరాబాద్ మేజర్ న్యూస్ :నేరపూరిత నమ్మక ద్రోహం చేస్తున్న హైదరాబాద్ మాదాపూర్, గచ్చి బౌలి లోని స్కిల్ హబ్ వంటి నకిలీ ఐటీ జాబ్ కన్సల్టెన్సీ లను మూసివేయాలని, బోర్డు తిప్పేసిన ప్యూరోపాల్ క్రియేషన్స్ %ం% ఐటీ సోలుషన్స్ కంపెనీ బాధిత నిరుద్యోగులకు న్యాయం చేయాలనీ ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేసారు. ప్యూరోపాల్ ఐటీ సంస్థ బాధిత నిరుద్యోగులకు న్యాయం చేయాలనీ, నకిలీ ఐటీ జాబ్ కన్సల్టెన్సీ లను మూసివేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్, ఇందిరా పార్క్, ధర్నా చౌక్ వద్ద శనివారం ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. బాధిత నిరుద్యోగులతోపాటు పాల్గొన్న డాక్టర్ దిడ్డి సుధాకర్ ధర్నానుద్దేశించి మాట్లాడుతూ ఐటీ కంపెనీల్లో ఉద్యోగాలు ఉన్నాయని, తమ వద్ద శిక్షణ పొందితే ఆయా సంస్థల్లో జాబ్ గ్యారెంటీ అంటూ నిరుద్యోగులను ఆకర్షించి మాదాపూర్ లోని స్కిల్ హబ్ కన్సల్టెన్సీ సంస్థ మోసపూరితంగా గచ్చి బౌలి లోని ప్యూరోపాల్ ఐటీ సోలుషన్స్ లో ఉద్యోగాలు ఇప్పించిందని, ప్యూరోపాల్ ఐటీ సోలుషన్స్ ఒక్కొక్కరి నుండి లాప్ టాప్, సెక్యూరిటీ డిపాజిట్ కింద రెండు లక్షలు తీసుకొని ఉద్యోగాలు ఇచ్చిందని, చేరిన రెండు నెలలకే జీతాలు కూడా ఇవ్వకుండా ఆ కంపెనీ బోర్డ్ తిప్పేసిందని, దింతో దాదాపు 200 మంది ఉద్యోగులు రోడ్డున పడ్డారని చెప్పారు గచ్చి బౌలి పోలీస్ స్టేషన్ లో బాధితులు ఫిర్యాదు చేసి వారం రోజులు గడిసిన ఇప్పటివరకు పోలీసులు వారిపై చెర్యలు




తీసుకోలేదని అయన వాపోయారు. నకిలీ ఐటీ జాబ్ కన్సల్టెన్సీ లు, కంపెనీలు భారీ మొత్తంలో డబ్బు వసూలు చేస్తూ తప్పుడు హామీలతో అనేక మంది ఐటీ ఉద్యోగ ఆశావహులను మోసం చేస్తున్నారని అన్నారు. నకిలీ ఐటీ జాబ్ రాకెట్‌లను అరికట్టేందుకు ప్రత్యేక స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలనీ డాక్టర్ దిడ్డి సుధాకర్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.ఈ ధర్నాలో ఆప్ నేతలు డా. లక్ష్య నాయుడు, రాకేష్ రెడ్డి, బాబూలాల్ పవార్, అజీమ్ బేగ్, రాకేష్ రెడ్డి, షాబాజ్, లియాఖత్ ఖాన్, హేమ జిల్లోజు, మదన్ లాల్, గుత్తా నాగేశ్వర్ రావు, టి. రాకేష్ సింగ్, సోహైల్, దర్శనం రమేష్, అబ్బాస్, జీషాన్, రామన్ స్వామి మరియు భాదితులు, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల వధను అడ్డుకోవాలి..




హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : బక్రీద్ పర్వదినాన జరిగే పశువధను అడ్డుకోవాలని భారతీయ ప్రాణి మిత్ర సంఘ్ నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో సంఘం సెక్రెటరీ మహేష్ అగర్వాల్ , జాయింట్ సెక్రెటరీ రితేష్ జాగిర్దర్, ఉపాధ్యక్షుడు జస్వత్ పటేల్ లతో కలిసి అధ్యక్షుడు జస్రాజ్ శ్రీ శ్రీ మాల్ మాట్లాడారు. నగరానికి పశువులు ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించాడు. బక్రీద్ పర్వదినాన నగరంలో దాదాపు పదివేల పశువుల వధ జరుగుతున్నట్లు సమాచారం అన్నారు. రాతపూర్వక పర్మిషన్ ఉన్న పశువులు మాత్రమే నగరానికి తేవాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి పశువులు రాకుండా చెక్పోస్టులను పోలీసులు ఏర్పాటు చేయాలని కోరారు. డ్రోన్స్ ద్వారా నగరాన్ని జల్లెడ కొట్టాలని విజ్ఞప్తి చేశారు. పశువులను స్లాటర్ హౌసెస్ లో మాత్రమే వధ చేయాలని సూచించారు. గూడ్స్ క్యారియర్ లో వస్తున్న పశువులను అడ్డుకోవాలని తెలిపారు. యానిమల్ క్యారియర్లను మాత్రమే అనుమతించాలని చెప్పారు. నగరం చుట్టుపక్కల దాదాపు 200 స్లాటర్ హౌసెస్ ఉన్నట్టు వెల్లడించారు. ఈ ఘటనపై గత మూడు రోజులుగా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ డీజీపీని కలిసేందుకు ప్రయత్నించిన తమకు సాధ్యపడటం లేదని పేర్కొన్నారు.

### మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో... బీజేపీ ఆధ్వర్యంలో 'తిరంగా యాత్ర' ర్యాలీ



కాప్రా, మేజర్ న్యూస్: ఆపరేషన్ సింధూర్ విజయోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ లో బీజేపీ ఆధ్వర్యంలో 'తిరంగా యాత్ర' ర్యాలీ నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహం నుండి ఇంద్రనగర్ చౌరస్తా, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు తిరంగా యాత్ర ర్యాలీ కొనసాగింది.డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షులు మునిగంటి రామ్ ప్రదీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన తిరంగా యాత్ర ర్యాలీలో ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ శాసన సభ్యులు భేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా నాయకురా లు శిల్పారెడ్డి, రాష్ట్ర నాయ కులు మర్రి మోహన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్, మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ వీ ఎస్ ఎస్ ప్రభాకర్ మాట్లాడుతూ.. కాశ్మీర్లో భారత పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడి చేసిన 24 గంటలు గడవక ముందే భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా స్పందించారని తెలిపారు.
దీంతో భారత ఆర్మీ రంగంలోకి దిగి యుద్ధ ట్యాంకులు, విమానాలతో వెళ్లి పాకిస్తాన్ ఏడు ఉగ్రవాద శిబిరాలపై దాడి చేసి తీవ్ర వాదులను అంతమందించిందన్నారు. పాకిస్థాన్ ను, భారత్ కాళ్లపై మోకరిల్లే విధంగా చేయడం మనందరికీ ఎంతో గర్వకా రణం అని చెప్పారు. ఈ సందర్భంగా ఉగ్రవాదుల చేతిలో అమరులైన భారత పర్యాటకులకు, ఆ యుద్ధంలో వీరమరణం పొందిన భారత సైనికులకు రెండు నిమిషాలు మౌనం పాటించి వినమ్రంగా నివాళులర్పించారు. ఈ ర్యాలీలో బిజెపి రాష్ట్ర, జిల్లా, డివిజన్ ల నాయకులు, నాయకురాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం : మందుముల పరమేశ్వర్ రెడ్డి



కాప్రా,మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్ ) పేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు. ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ కి సంబంధించిన ఎండి.మిస్బా గత కొంత కాలంగా అనారోగ్య సమస్య తో బాధపడుతు న్నాడు. బాధితుడికి నగరంలోని బసవతారకం ఆసుపత్రిలో వైద్య చికిత్స చేపించాలని,ఇందుకు ఆర్థిక సహాయం చేయాలని కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కోరారు. దీనికి స్పందించిన పరమేశ్వర రెడ్డి బాధితుడి చేత సీఎంఆర్ ఎఫ్ కు దరఖాస్తు చేయించాడు. దీనిని పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి, అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎంఆర్ ఎఫ్ ద్వారా 5,00,000/- రూపాయలు మంజూరు చేశారు. సంబంధించిన ఎల్ ఓసీ పత్రాన్ని శనివారం ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా బాధితుడికుటుంబ సభ్యులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్, ఈగ ఆంజనేయులు, శ్రీకాంత్ రెడ్డి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులు స్థానికులకు ఇబ్బంది లేకుండా చేపట్టాలి : చిట్టి రెడ్డి శ్రీధర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పాపిరెడ్డి నగర్లోని జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ, స్థానికులకు ఇబ్బంది కలగకుండా సకాలంలో పూర్తి చేయాలని పాపిరెడ్డి నగర్ కాంటెస్టడు అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి కాంట్రాక్ట్ సిబ్బందికి తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే, పిఏసి చైర్మన్ అరేకపూడి గాంధీ ,కూకట్ పల్లి డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు బస్తి లోని రోడ్డు నంబర్ 3సి బ్లాక్,3 బి బ్లాక్,4 బి బ్లాక్, 15 బి బ్లాక్ లలో మొదలు పెట్టిన సిసి రోడ్ల నిర్మాణ పను లను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సిసి రోడ్ల నిర్మాణ పనులను చేపడుతున్న అధికార సిబ్బందికి కాలనీ వాసులు కాలనీ వాసులకు ఇబ్బంది కలగకుండా అధికార సిబ్బంది ఒకరికి ఒకరు సహక రించు కోవాలని అన్నారు.. కార్యక్రమంలో పాపిరెడ్డి సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి గోపాల్ రెడ్డి, యాదగిరి మేస్త్రి, షమీమ్ పాషా, అక్కిరెడ్డి, దామోదర్ రెడ్డి, అరుణ్ పంతులు, రఘుమా రెడ్డి, రాము గౌడ్, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ చారి, నర్సిం హారెడ్డి, జగదీష్ ప్రసాద్, సర్వర్, మీన, వసంత దేవి స్థానిక నేతలు పాల్గొన్నారు.

# నేడే ప్రకృతి ఆరోగ్య మహాసభ ..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : సిద్ధార్థ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 25న ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే ప్రకృతి ఆరోగ్య మహాసభ లను జయప్రదం చేయాలని పలువురు ఆరోగ్య అభిమానులు విజ్ఞప్తి చేశారు. శనివారం తార్నాకలో వారు మహాసభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ ప్రకృతి ఆరోగ్య మహాసభకు ముఖ్య అతిథులుగా ప్రముఖ ప్రకృతి ప్రేమికుడు కవి గాయకుడు జయరాజు, జలసాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దుచ్చెర్ల సత్యనారాయణ, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఖాసిం తదితరులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారని వెల్లడించారు. ఈ పోస్టర్ను ఆవిష్కరించిన వారిలో తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నర్సయ్య, నిర్వాహకులు చింత రెడ్డి వీరారెడ్డి, చాలా లింగయ్య, కందుల వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, కాకునూరి సుధాకర్, పునిరెడ్డి జైపాల్ రెడ్డి, రాకేష్, నగేష్ తదితరులు ఉన్నారు.

# 45 సంవత్సరాల తర్వాత ఒక్కటైన స్నేహం

## పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో జవహర్లాల్ నెహ్రూ పాలిటెక్నిక్ కాలేజ్ రామంతపూర్ బ్యాచ్ 1979-82



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): రామంతపూర్ పాలిటెక్నికల్ కాలేజ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం లో క్లాస్మేట్స్ అందరం 45 సంవత్సరాల తర్వాత కలుసుకున్నందుకు ఆనందంగా ఉందని ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ రైల్వే చీఫ్ ఇంజనీర్ అమానుల్లా ఖాన్ పాల్గొన్నారు. అనంతరం అమానుల్లా ఖాన్ను శాలువాతో సన్మానం చేశారు. గెట్ టుగెదర్ పార్టీ విజయవంతం కావడానికి హెచ్ఎండిఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధర్మేన్ సింగ్ ఆధ్వర్యంలో మిత్రులందరికీ ఫోన్ చేసి ఒప్పించి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి 26 మంది సభ్యులు హాజరయ్యారు ఈ గెట్ టుగెదర్ సమావేశం గత 45 సంవత్సరాల క్రితం మేము పాలిటెక్నిక్ కాలేజ్ రామంతపూర్ లో కలిసి చదువుకున్నము అనంతరం పై చదువుల కోసం ఉద్యోగాల కోసం వెళ్లడం జరిగింది తిరిగి 2025లో ధర్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో ఇలా కలవడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. విద్యార్థి దశ నుంచి వృాఎద్ధాప్య దశ వరకు మధ్యకాలం వృాఎత్తి ఉద్యోగాలలో కొనసాగుతూ ఎప్పుడు కలవలేకపోయాం నేటికీ చాలామంది ఇంజనీర్స్ చీఫ్ ఇంజనీర్ నుంచి వివిధ ప్రభుత్వ విభాగాల్లో కొనసాగుతున్న వారే అందులో భాగంగానే ఈరోజు ఇలా కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని చాలామంది మిత్రులు వేదిక సాక్షిగా తమ మాటలు భావోద్వేగంతో మాట్లాడారు. అనంతరం ధర్మేన్ సింగ్ మాట్లాడుతూ... కాలేజీ రోజుల్లో గడిపిన విషయాల్ని గుర్తు చేశారు ఆనాటి రోజుల్లో ఎలా ఉన్నామో ఇప్పుడు అంటే వృాఎత్తి ఉద్యోగాల్లో కొనసాగుతున్న అప్పుడు ఎలా ఉంటున్నాము విషయదీకరించి చెప్పుకొచ్చారు కొంతమందిని టచ్ లో ఉండడం సాధ్యమే ,కానీ ఇలా అందరినీ కలువుకొని కలవడం ఇదే మొదటిసారి, అందులో కొందరు రిటైర్మెంట్ తీసుకోవడం జరిగింది. సమావేశం అనంతరం ఇట్లాంటి కార్యక్రమాలు ప్రతి సంవత్సరం జరుపుకోవాలని సభ ముఖంగా తెలిపారు. అందరూ కలిసి విందు వినోదాలు చేసుకొని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమానికి మిత్రులు చక్రధర్ , అనిల్ రాజ్ ,పీజే శ్రీనివాస్ , అమన్, శంకరాచారి సూర్యనారాయణ రెడ్డి, చంద్రమోహన్ ,వెంకటేశ్వరరావు డా.రవి మాన్యు, అన్వర్ ఖాన్, కిష్టన్న ,బీ వెంకటేశ్వర్లు, నాగేష్, నరేందర్, సిహెచ్ శ్రీనివాస్, రాజేందర్ ,రఘునందన్ ,ప్రకాశం ,ముత్యం రెడ్డి,, బివిన్వి కృాఎష్ణ ,నర్సింగ్ రావు ,డాక్టర్ మంజూరు హుస్సేన్, ఆర్.బి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీపీ రవి కిరణ్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన చున్ను పాషా




కూకట్ పల్లి మేజర్ న్యూస్: కూకట్ పల్లి ఏసిపిగా రవి కిరణ్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మూసాపేట్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఎండి. చున్ను పాషా తోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు శనివారం ఎసిపిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఏసీపీని శాలువాతో సత్కరించి పూల మొక్కను బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. ఏసీపి ని కలిసిన వారిలో నరసింహ, అస్లాం, సచిన్, టింకు, దేవేందర్, ఫయాజ్, తోఫిక్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్





హైదరాబాద్, మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): జూన్ 2వ తేదీన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల నేపథ్యంలో అసెంబ్లీ ముందున్న గన్ పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. శనివారం జోనల్ కమీషనర్ అనురాగ్ జయంతి తో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కూడా పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పూల అలంకరణతో పాటు విద్యుత్ దీపాల అలంకరణ చేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కమీషనర్ వెంట ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, గోషామహల్ డిప్యూటీ కమీషనర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ ఆలయ పున: ప్రతిష్టాపన కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి ఆహ్వానం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఓల్డ్ మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ రోడ్ సమీపంలోని పురాతనమైన ఆంజనేయ స్వామి దేవాల యం పున: ప్రతిష్టాపన కార్యక్రమానికి హజరు కావాలని దేవాలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు శనివారం మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్, బీజేపీ జిల్లా ఉప కోశాధికారి జీడీ బాలచందర్ గౌడ్ , సీనియర్ నాయకుడు బక్క నాగరాజు సహకారంతో దేవాలయ కమిటీ సభ్యులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రిక అం దజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శోభన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బేబి శతాక్షి నాట్య ప్రతిభ






ముషీరాబాద్,మేజర్న్యూస్ : బేబి శతాక్షి సంప్రదాయ భరతనాట్యం సమ్మోహన పరిచింది. నృత్యగురువు వర్షిణి. నర్తనం ఆర్ట్స్ లో నృత్యం నేర్చుకుంది ఈ చిన్నారి. శ్రవణ్–శ్రీవాణి ల సుపుత్రిక. దర్శ్ యూనివర్సల్స్కూల్లో రెండో తరగతి చదువుతుంది. తిరుమల శివపురి కాలనీ,కాప్రాలో ఉంటారు. నగరంలోని పలు కళాసంస్థల వేదికలపై ఈ చిన్నారి తన నృత్యప్రతిభను చాటుతుంది. పువ్వు పుట్టగానే పరిహలిస్తుందన్నట్లు ఆటలు. పాటలు, చదువులో ప్రథమ స్థానంలో నిలుస్తుంది ఈ చిన్నారి శతాక్షి. శ్రీగణపతి సచ్చిదానంద స్వామి జన్మదిన వేడుకలో భరతనాట్యం ప్రదర్శించి బహుమతులను,ప్రశంసలను అందుకుంది శతాక్షి!

# ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ



5 రోజుల వృత్యంతర శిక్షణా కార్యక్రమంలో ముషీరాబాద్కు చెందిన అనురాధాదాస్(ఉపాధ్యాయిని, లీఫ్ ఆర్టిస్టు) పాల్గొన్నారు.సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం ప్రభుత్వ ఉపాధ్యాయులకు సంయుక్త ఇంటర్నేసినల్ స్కూల్లో (మల్కాపూర్)శిక్షణకార్ర్యమం నిర్వహించారు. మండల విధ్యాధికారి, రిసోర్స్ పర్సన్స్ ఈ శిక్షణ ఇచ్చారు. ఈమేరకు అనురాధాదాస్ (ముషీరాబాద్) ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. -ముషీరాబాద్,మేజర్న్యూస్

# ఆత్మీయ వేడుక



గ్రంథాలయ ఉద్యోగి షాలిని పుట్టినరోజు వేడుకలను సిటీసెంట్రల్ లైబ్రరీ లో ఆత్మీయంగా నిర్వహించారు. ఈ వేడుకలో గ్రంథాలయ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొని షాలినిని అభినందించారు.ప్రశాంతి,ఉమా, ప్రవల్లిక, విజయలక్ష్మి, భాగ్యగౌడ్, అమరావతి, భవాని, సరస్వతి, శివకుమారి, అనిత,స్వర్ణలత, చంద్రశేఖర్యాదవ్ , బాలాజీ తదితరలు పాల్గొన్నారు. -ముషీరాబాద్,మేజర్న్యూస్

# బస్తీలో పర్యటించిన ఎమ్మెల్యే



భోలక్పూర్ డివిజన్ బొంతల బస్తీలో ముషీరాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే ముఠాగోపాల్ పర్యటించారు. బస్తీవాసులతో స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాదయాత్రలో ముఠాజయసింహ ,బీఆర్ఎస్ కార్యకర్తలు,బస్తీవాసులు పాల్గొన్నారు.

# పట్టాలు ఉన్న పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తింప చేయాలి



## కలెక్టర్ గౌతమ్ పోట్రూను కోరిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ జోన్ ప్రతినిధి,(మేజర్ న్యూస్): గుడిసెలకు పట్టాలు కలిగిన ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తింప చేయాలని ఎల్బీనగర్ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం మేడ్చల్ కలెక్టర్ కార్యాలయంలో,కలెక్టర్ గౌతమ్ పోట్రూతో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కొద్ది రోజుల క్రితం నాగోల్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ కాలనీలో,650 గుడిసెలు వేసుకొని పట్టాలు కలిగి నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేసి నిర్మించుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. పక్కా ఇండ్లు నిర్మించడం వల్ల భవిష్యత్తు లో అగ్ని ప్రమాదాలు, అస్తినష్టం,ప్రాణనష్టం జరగకుండా ఉంటుందని సూచించారు. కలెక్టర్ స్పందిస్తూ..ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోదానికి 400 స్క్వేర్ ఫీట్లు ఉండాలన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం కొందరికి 30, 40 గజాల తక్కువ స్థలం ఉన్న వారికి జీ ప్లస్ వన్ నిర్మాణనికి అవకాశం కల్పించాలని కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి, ఈ విషయం గురించి హౌసింగ్ బోర్డు ఎండి తో చర్చించి,పేదలకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కె.చందు, ఫైమిద,నాయకులు పాషా ,సాహెద బేగం,యాదయ్య ,శ్రీనివాస్ ,రాములు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోలీసు శాఖలో దివ్యాంగుల హక్కుల చట్టం 2016ను కఠినంగా అమలు చేయండి

## డిజిపి జితేందర్ ని కోరిన .. అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ కొల్లి నాగేశ్వరరావు

హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): దివ్యాంగుల హక్కుల చట్టం 2016ను రాష్ట్రంలో అన్ని పోలీస్ స్టేషన్లో అమలు చేసే విధంగా కఠినంగా చర్యలు తీసుకోవాలని, అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ కొల్లి నాగేశ్వరరావు తెలంగాణ డీజీపీ జితేందర్ ను కోరారు. శనివారం రాష్ట్ర డిజిపి కార్యాలయంలో జితేందర్ డీజీపీ ని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల పై అగౌరవంగా మాట్లాడుతున్న టువంటి చాలా కేసులు నమోదు చేయుట గురించి అదే విధంగా పోలీస్స్టేషన్లో రాంపులు వీల్ చైర్స్ దివ్యాంగులకు కాల్చిన సహాయ సహకార అందిచాలని కోరడం జరిగింది. పలు జిల్లాల్లో, హైదరాబాద్ సిటీలో దివ్యాంగులకు అనుకూలంగా పోలీస్ స్టేషన్ లో నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని, దివ్యాంగులు సమస్యలపై పోలీస్ స్టేషన్కు వెళ్తే వారిని మర్యాదపూర్వకంగా స్వీకరించి వారి సమస్యను పరిష్కరించే విధంగా పోలీస్ శాఖ వారు ముందుకు రావాలని, దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం 92వ సెక్షన్ ని విస్తృతంగా ప్రచారం చేయడానికి స్టేట్ లెవెల్ లో పోలీస్ శాఖ వారు అవేర్నెస్ వర్క్ షాప్ ని ఆర్గనైజ్ చేయాలని కూడా కోరారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ,దివ్యాంగుల చట్టం అమలు



చేయడం కోసం రాష్ట్ర పోలీస్ శాఖ ముందుందని,త్వరలోనే పై సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు జంగిల్ శ్రీనివాస్, పంది శ్రీనివాస్,రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్ కవలలకు పునర్జన్మ..

**-నెలలు నిండకముందే పుట్టిన అబ్బాయిలు.. -రెండు తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటిసారి నెలల నిండని కవలలను ఎయిర్ లిఫ్ట్**

**-విమానంలో తీసుకొచ్చి.. కిమ్స్ కడల్స్‌లో చికిత్స చికిత్సతో కోలుకున్న చిన్నారులు**



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆ ఇద్దరు కవల పిల్లలు ఎక్కడో ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్‌లో పుట్టారు. నెలలు నిండకముందే పుట్టిన వారిద్దరూ 1.4, 1.5 కిలోల బరువు మాత్రమే ఉన్నారు. దానికితోడు ఇద్దరికీ విపరీతమైన ఇన్ఫెక్షన్ల కారణంగా ప్రాణాపాయ స్థితి ఏర్పడడంతో వాళ్లను హుటాహుటిన ప్రత్యేక విమానంలో హైదరాబాద్ లోని కిమ్స్ కడల్స్ కొండాపూర్ ఆస్పత్రికి తరలించారు. ఇక్కడ ఆ కవల అబ్బాయిలకు చికిత్స చేసిన ఆస్పత్రి నియోనాటాలజీ విభాగం క్లినికల్ డైరెక్టర్,ఎన్ఐసీయూ అధిపతి, నియోనాటాలజీ,పీడియాట్రిక్స్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ అపర్ణ సి ఇందుకు సంబంధించిన వివరాలు తెలిపారు.“ పిల్లలిద్దరిలో ఒకరి పరిస్థితి అక్కడినుంచి తీసుకొచ్చే సమయంలోనే బాగా విషమంగా ఉంది. రక్తంలో ఫంగల్ ఇన్ఫెక్షన్‌తో పాటు డ్రగ్ రెసిస్టెంట్ బ్యాక్టీరియా (క్లెబిసెల్లా) ఇన్ఫెక్షన్ కారణంగా శరీరంలో కీలక అవయవా లన్నీ పనిచేయడం మానేశాయి. దాంతో ముందుగా వెంటిలేటర్ మీద పెట్టి, తర్వాత రక్తపోటుకు సంబంధించిన మందులు, ఇతర మందులు ఇచ్చాం. కిడ్నీలు కూడా పనిచేయక పోవడంతో 24 గంటల పాటు మూత్ర విసర్జన కాలేదు. రెండో బాబుకు ఫంగల్ సెప్సిస్ కావడంతో ముక్కు ద్వారా సీపీఏపీ (కంటిన్యువస్ పాజిటివ్ ఎయిర్ వే ప్రెషర్) ఇవ్వాల్సి వచ్చింది. పిల్లలిద్దరికీ ప్లేట్‌లెట్ కౌంట్ బాగా పడిపోవడంతో పలుమార్లు రక్తం, ప్లేట్‌లెట్లు ఎక్కించాము. ఇలా దాదాపు నెల రోజుల పాటు పలు రకాల చికిత్సలు చేసిన తర్వాత పిల్లలిద్దరికీ ఇన్ఫెక్షన్లు పూర్తిగా తగ్గాయి. తల్లిపాలు తాగగలుగుతున్నారు. బరువు కూడా సుమారు 2000 గ్రాములకు చేరుకున్నారు. ఎన్నిరకాల సమస్యలున్నా పిల్లలిద్దరూ ఇప్పుడు చక్కగా ఉన్నారు. వాళ్లకు రెటీనా స్క్రీనింగ్, వినికిడి పరీక్ష, మెదడు స్కానింగ్ (న్యూరోసోనోగ్రామ్) లాంటి పరీక్షలన్నీ చేస్తే సాధారణంగానే ఉన్నాయి. దాంతో ఇక వారి భవిష్యత్తుకు ఢోకా లేదు. రెండు తెలుగు రాష్ట్రాల్లో కవలల పిల్లల్ని మొదటిసారిగా ప్రత్యేక విమానం లో తీసుకురావడం ఇదే మొదటిసారి. ఆ శిశువులు జన్మించిన 25వ రోజున ఇక్కడ తీసుకవచ్చామని తెలిపారు. కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో డాక్టర్ రాజశేఖర్, ఐసీఏటీటీ బృందం, డా. వంశీ, డా. అరవింద, డా. ప్రణీత , సునీత నేతృత్వంలోని నర్సుల బృందం.. వీళ్లంతా పిల్లలిద్దరినీ కంటికి రెప్పలా కాపాడుకున్నారు. ప్రత్యేకవిమానంలో తీసుకురావడాన్ని చాలా తక్కువమందే భరించగలరు గానీ, దానివల్ల చికిత్సా పరంగా చాలా ప్రయోజనాలు ఉంటాయి. ముఖ్యంగా వైద్యపరంగా అత్యాధునిక సదుపాయాలు, నిపుణులు, అనుభవజ్ఞులైన వైద్యులు అందుబాటులో ఉండడం ఇలాంటి కేసుల్లో చాలా అవసరం. కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో ఎన్ఐసీయూ నిపుణుల ప్రయత్నాలు, వైద్యులు, నర్సులు, డ్రైవర్లు, హౌస్‌కీపింగ్ సిబ్బంది.. ఇలా ప్రతి ఒక్కరూ వీరిని కాపాడడంలో కీలకపాత్రలు పోషించినవాళ్లే” అని డాక్టర్ అపర్ణ తెలిపారు. పిల్లలను డిశ్చార్జి చేసి, తిరిగి వారి స్వరాష్ట్రానికి పంపించారు.




# గౌడియం స్కూల్లో సీబీఎస్ఈ ఆధ్వర్యంలో టీఓటీ సర్టిఫికేషన్ కోర్సు

## ఏపీ, తెలంగాణల నుంచి 76 మంది హాజరు



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెక్రటేరియట్ ట్రైనింగ్ అండ్ మేనేజ్‌మెంట్ (ఐఎస్‌టీఎం), కేంద్ర ప్రభుత్వానికి చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ (డీఓపీటీ)లతో కలిసి సీబీఎస్ఈ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ (టీఓటీ) సర్టిఫికేషన్ కోర్సు నిర్వహిస్తున్నారు. ఈ కోర్సు నగరంలోని కొల్లూరు ప్రాంతంలో గల ద గౌడియం స్కూల్లో శనివారం ప్రారంభమైంది. జాతీయ విద్యావిధానం 2020 ఫ్రేంవర్క్ ప్రకారం ఉపాధ్యాయులు సీఈఎస్ఈ రిసోర్స్ పర్సన్లుగా పనిచేసేందుకు ఈ టీఓటీ కోర్సు ఉపయోగపడుతుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి 76 మంది నిపుణులైన ఉపాధ్యాయులను కఠినమైన ఎంపిక పద్ధతి ద్వారా లైవ్ డిమాన్‌స్ట్రేషన్లు, అకడమిక్ పరీక్షలతో దీనికి ఎంపిక చేశారు. విజయవాడలోని సీబీఎస్ఈ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అధిపతి వి. అరుణ దీప ప్రజ్వలనంతో ఈ కార్యక్రమం సంప్రదాయంగా ప్రారంభమైంది. ఆమెతోపాటు.. రిసోర్స్ పర్సన్లు డీఓపీటీ మాజీ డైరెక్టర్, ఐఎస్‌టీఎం ఫ్యాకల్టీ అయిన మొలోయ్ సన్యాల్, కేరళ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్ (కేఐసీఎంఏ) మాజీ డైరెక్టర్, ప్రొఫెసర్ అయిన డాక్టర్ బీఆర్ ప్రసన్న కుమార్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా గౌడియం స్కూల్ వ్యవస్థాపకురాలు, డైరెక్టర్ కీర్తిరెడ్డి సీబీఎస్ఈ బృందాన్ని సాదరంగా స్వాగతించారు. ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి వేదికగా ద గౌడియం స్కూల్‌ను ఎంచుకున్నందుకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు వృత్తిపరంగా ఎదగడం అనేది నిరంతర ప్రక్రియ అని ఆమె అన్నారు. ఈ అంశాలపై ఆమెకు ఉన్న ఆసక్తి, దూరదృష్టికి ఈ కార్యక్రమమే నిదర్శనంగా నిలుస్తుంది.

# తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ 6వ వార్షికోత్సవం, క్యులినరీ కాన్‌క్లేవ్ 2025 ఘన ప్రారంభం



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: తెలంగాణ చెఫ్స్ అసోసియేషన్ ఆరో వార్షికోత్సవం, క్యులినరీ కాన్క్లేవ్ 2025ను సోమాజిగూడలోని ది పార్క్ హోటల్‌లో ఐఎఫ్సీఏ అధ్యక్షుడు చెఫ్ మంజీత్ సింగ్ గిల్ ప్రారంభించారు. ‘రూట్స్ టు రోబోట్స్ – ది ఎవల్యూషన్ ఆఫ్ క్యులినరీ క్రాఫ్ట్’ థీమ్‌తో నిర్వహితమైన ఈ కార్యక్రమంలో సంప్రదాయ వంటల సంరక్షణ, ఆధునిక సాంకేతికతల సమన్వయంపై చర్చలు జరిగాయి. చెఫ్ ధర్మేంద్ర లాంబా ఈ ఈవెంట్‌ను క్యులినరీ సమాజ నిర్మాణ ఉద్యమంగా అభివర్ణించారు. తెలంగాణ క్యులినరీ లీగ్ 2.0లో రీజెన్సీ కాలేజ్ విజేతగా నిలిచింది. చెఫ్ నిమిష్ భాటియా, చెఫ్ మందార్, బేగం ఫాతిమా షెహనాజ్, రాదమ్మ, చెఫ్ జెర్సన్ ఫెర్నాండెజ్, జితీష్ మోగ్గీల సెషన్‌లు ఆకర్షణీయంగా నిలిచాయి. మోనిన్, గోల్డీ, చెఫ్‌మేట్ తదితర సంస్థలు వినూత్న ఉత్పత్తులను ప్రదర్శించాయి. చెఫ్ సంజీవ్ కుమార్ పాత్రా ప్రత్యక్ష పాక ప్రదర్శన మన్ననలు పొందింది. చెఫ్ విజయబాస్కరన్, చెఫ్ ఎంఎస్ గుప్తా, చెఫ్ సుధీర్ సిబాల్, చెఫ్ విమల్ ధర్, కమల్ కృష్ణన్, మాడ్ మిక్సో హాజరయ్యారు.



ఈనెల మే 27,28,29వ తేదీల్లో, కడపలో తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే “మహానాడు” ప్రాంగణాన్ని సందర్శించి, ఏర్పాట్లను రాష్ట్ర నాయకులతో కలసి పరిశీలించిన టి టీడీపీ రాష్ట్ర యువ నాయకుడు సాయి నాగార్జున తదితరులు –కాప్రా, మేజర్ న్యూస్

# అతి వేగం అంతిమ ప్రయాణానికి దారితీస్తుంది

## ఏసీపీ శంకర్ రాజు



అమీర్ పేట,మేజర్ న్యూస్: అతి వేగం అంతిమ ప్రయాణానికి దారితీస్తుందని నార్త్ జోన్ ఏసిపి జి. శంకర్ రాజు హెచ్చరించారు.హైదరాబాద్ పోలీస్ కమీషనర్ సి.వి.ఆనంద్,ట్రాఫిక్ జాయింట్ సిపి జోయల్ డేవిస్, డిసిపి ట్రాఫిక్-1 రాహుల్ హెగ్డేల ఆదేశాల మేరకు బేగంపేట టిటిఐ ఆధ్వర్యంలో అమీర్పేట్లోని క్యాపిటల్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి నార్త్ జోన్ ఏసిపి జి. శంకర్ రాజు ముఖ్య ఆహ్వానితులుగా హాజరై మాట్లాడుతూ ట్రిపుల్ రైడింగ్,ఓవర్ స్పీడ్,సిగ్నల్ జంపింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్,హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ వంటి ట్రాఫిక్ ఉల్లంఘనల వల్ల జరిగే ప్రమాదాలు అమూల్యమైన ప్రాణాలను బలిగొనడమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా హాని కలిగించి కుటుంబాల్లో విషాదం నింపుతాయని పేర్కొన్నారు.బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని,ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని,మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని సూచించారు.ప్రమాదాలు ఉచితం కానీ అవయవాలు ఉచితం కావు అని గుర్తుచేస్తూ, వాహనాలను నిర్లక్ష్యంగా నడపరాదని, రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సుమారు 350 మంది సిబ్బందితో పాటు సంస్థ జోనల్ రిస్క్ మేనేజర్ రవికుమార్,జియో సేల్స్ మేనేజర్ పి.భాస్కర్ రెడ్డి, జిఓ రికవరీ మేనేజర్ వెంకట రమణ,జిఓ కలెక్షన్ మేనేజర్ జగన్,ఎస్.ఆర్.నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఎస్.ఐ.రాంబాబు,బేగంపేట టిటిఐ సిబ్బంది అయాన్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

## యూజీడీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్న కార్పొరేటర్లు





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించే దిశగా పనులు చేపడుతున్నట్లు పీఏసీ చైర్మన్,, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు.శనివారం నియోజకవర్గం పరిధిలోని శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శిల్ప వ్యాలీ మరియు మాధవ హిల్స్ కాలనీలలో రూ. 1 కోటి 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో అండర్గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు,గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టీఎన్జీవో కాలనీ,నల్లగండ్ల హుడాలో రూ.6 కోట్ల 74 లక్షలతో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్,గంగాధర్ రెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భవిష్యత్తులో డ్రైనేజీ సమస్యలు పునరావృతమవ్వకుండా తీసుకోవాల్సిన జాగ్రత్త చర్యలపై ఇంజనీర్లతో చర్చించి నూతన యూజీడీ లైన్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు డీజీఎం నరేందర్ రెడ్డి, మేనేజర్ సందీప్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, సత్యనారాయణ, శిల్పా వ్యాలీ మేనేజింగ్ కమిటీ ప్రెసిడెంట్ సిద్దార్థ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ స్వాతి రెడ్డి, సెక్రటరీ భవాని, జాయింట్ సెక్రటరీ శివారెడ్డి, ట్రెజరర్ విజయ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పద్మావతి, రమాకాంత్, సూర్యనారాయణ, గోవర్ధన్ రెడ్డి, అంకమ్మ చౌదరి, శ్రీకర్ రెడ్డి, శివ, విష్ణువర్ధన్, చిరంజీవి, సెంట్రల్ పార్క్ ఫేస్- 2 జనరల్ సెక్రటరీ వేణుగోపాల్, స్ప్రింగ్ వ్యాలీ ప్రెసిడెంట్ సాయి, కృష్ణ మూర్తి, మల్లేష్ యాదవ్, శశాంక్ నాయకులు కార్యకర్తలు,కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

# హానర్ హోమ్స్ ఎక్స్ పీరియన్స్ సెంటర్‌కు వన్నె తెచ్చిన మిస్ వరల్డ్ పోటీదారులు




హైదరాబాద్, మేజర్‌న్యూస్: సాంస్కృతిక, అంతర్జాతీయ స్నేహ సంబంధాన్ని ఘనంగా జరుపుకుంటూ హానర్ హోమ్స్ గర్వంగా మిస్ వరల్డ్ 2025లో పాల్గొన్న అందాల రాణులను-65,000 చ॥అ॥ల విస్తీర్ణం కలిగిన, భారతదేశపు అతిపెద్ద రియల్ ఎస్టేట్ ఎక్స్‌పీరియన్స్ హబ్ అయిన హానర్ హోమ్స్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ వద్ద అతిథ్యం ఇచ్చింది. ఈ కార్యక్రమం శిల్పకళా వైవిధ్యం, సాంస్కృతిక వ్యక్తీకరణల కలయికగా మిగిలింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న వివిధ దేశాల నుండి వచ్చిన పోటీదారులను హానర్ హోమ్స్ సంప్రదాయ ఆతిథ్యంతో స్వాగతం పలికింది. వారు హానర్ హోమ్స్ యొక్క విశాలమైన వెల్‌కమ్ గ్యాలరీ, కనెక్ట్ డెస్టినేషన్, హానర్ సిగ్నాటిస్ మోడల్ అపార్ట్‌మెంట్లు, విజన్ హబ్‌లను సందర్శించారు. అనంతరం తెలంగాణ సంప్రదాయ వారసత్వాన్ని ప్రతిబింబించే అద్భుత సాంస్కృతిక ప్రదర్శనను ఆస్వాదించారు. ఈ అవకాశాన్ని అందించినందుకు హానర్ హోమ్స్, తెలంగాణ ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. గ్లోబల్ ఈవెంట్‌ను హైదరాబాద్‌ను తీసుకొచ్చిన వారి దూరదృష్టిగల నాయకత్వాన్ని, నిబద్ధతను ప్రశంసించింది. ప్రపంచపటంపై హైదరాబాద్‌ను సాంస్కృతిక, జీవనశైలికి ప్రతిబింబంగా నిలబెట్టడంలో వారు పోషించిన పాత్ర అమూల్యమని పేర్కొంది. అత్యాధునిక భద్రత 360 పర్యవేక్షణ, మునుపెన్నడూ చూడని నిర్మాణశైలి కలిగిన ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఈ సందర్శనకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈసందర్భంగా హానర్ హోమ్స్ ప్రతినిధులకు ప్రత్యేక గైడ్ టూర్‌ను ఏర్పాటు చేసింది. దీనివల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాలను, విభిన్న సంస్కృతులను దగ్గరగా తెలుసుకునే అవకాశం లభించింది. ఈకార్యక్రమంలో హానర్ హోమ్స్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్‌లు అయిన ఎస్. రాజమౌళి, పి. వెంకటేశ్వర్లు, ఎం. బాలుచౌదరి, వై.స్వప్నకు మార్‌లు ప్రతినిధులను హృదయపూర్వ కంగా స్వాగతించారు. ఈసందర్భాన్ని ఉద్దేశిస్తూ "మిస్ వరల్డ్ 2025 పోటీకి హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వడం గొప్ప అవకాశమనే విషయాన్ని మేము గర్వంగా భావిస్తున్నాము. ఈసందర్భంగా మా ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను సందర్శించిన మిస్ వరల్డ్ అందాలరాణులకు రాష్ట్ర సంస్కృతి, వారసత్వాన్ని ప్రపంచానికి చూపించే అవకాశం లభించింది. మేము దీనిని అత్యున్నత ప్రమాణాలతో, అంకిత భావంతో రూపొందించారు. మిస్ వరల్డ్ పోటీదారులు మా హానర్ హోమ్స్‌కు రావడం మాకు ఒక చిరస్థాయి జ్ఞాపకం. హానర్ హోమ్స్ కుటుంబం తరపున వారికి శుభాకాంక్షలు తెలిజేస్తున్నాం" అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పోటీదారులు, గౌరవ అతిథులు పాల్గొని లక్ష్యసాధన, స్ఫూర్తి, అంతర్జాతీయ ఐక్యతాభావంతో జయప్రదంగా ఈ వేడుకను ముగించారు.

# రియల్ ప్రతాపం..!

- మోసపోయిన కస్టమర్లు
- ప్రశ్నించిన జర్నలిస్టుపై దాడి

- తమ వెనుక పెద్ద నాయకులు ఉన్నారంటూ బెదిరింపులకు పాల్పడుతున్న సంస్థ



హయత్ నగర్, మేజర్ న్యూస్: రియల్ ఎస్టేట్ వ్యాపారం అంటూ డబ్బులు కట్టించుకుని, ప్లాట్ల గురించే అడిగితే సిబ్బందితో దాడులు చేయించారు. విషయం తెలుసుకున్న జర్నలిస్టులు ఎక్కడికి వెళ్లి ప్రశ్నించగా వారిపై కూడా దానికి దిగిన ఘటన ఎల్బీనగర్ రింగ్ రోడ్డు లో చోటుచేసుకుంది. బాధితులు, దానిలో గాయపడ్డ జర్నలిస్టులు తెలిపిన వివరాల ప్రకారం.. హయత్నగర్ రింగడ్లోని నార్సింగి షోరూం బిల్డింగ్ మూడో ఫ్లోర్లో ఉన్న రియల్ విజన్ హోమ్స్ అనే రియల్ ఎస్టేట్ సంస్థ ప్రజలతో సుమారు రూ. 9 లక్షలు కట్టించుకుని, కస్టమర్లకు ప్లాట్లు చూపించమంటే దాడులకు దిగారు. విషయం తెలుసుకున్న బి ఆర్ కె న్యూస్ ఛానల్ రిపోర్టర్ మురళి అక్కడికి వెళ్లి రాష్ట్ర యాజమాన్యాన్ని ప్రశ్నించగా, ఆయనపై కూడా సిబ్బంది దాడికి పాల్పడ్డారు. అసభ్య పదజాలంతో బెదిరింపులకు దిగారు. తమ వెనుక రాజకీయ నాయకులు ఉన్నారని చెబుతూ బిల్డింగ్ పై నుండి తోసివేసే ప్రయత్నం చేశారు. దీంతో సదరు విలేకరి ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# మార్కెట్లో ఎక్కడి చెత్త అక్కడే...



మలక్‌పేట్, మేజర్‌న్యూస్ : మదన్నపేట్ కూరగాయల మార్కెట్లో పరిశుద్ధం వరద నీటి కాలువ సమస్యలను త్వరలోనే పరిష్కారానికి కృషి చేస్తానని హైదరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ తెలిపారు. మార్కెటింగ్ అధికారులతో కలిసి ఆయన మండిలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. మార్కెట్ స్థలం పై కోర్టు లో వివాదం ఉండడంతో అధికారులు చెత్త తరలింపు చేపట్టకపోవడంలో పరిసరాలు దుర్గందంగా మారాయని రైతులు వ్యాపారులు తెలిపారు చిన్నపాటి వర్షం వచ్చిన వరద నీరు నిలిచి బురద మాయంగా మారుతుందని వాపోయారు సమస్యను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని కోట్ల శ్రీనివాస్ హామీ ఇచ్చారు.

సూర్య www.suryaa.com

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# ఘనంగా....మహాలక్ష్మి అమ్మవారి ఆలయం 23వ వార్షికోత్సవం

## ఎంపీ ఈటల రాజేందర్‌కు ఘన స్వాగతం

## ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు : ఎంపీ ఈటల రాజేందర్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆలయాలు భారత దేశానికి ఆధ్యాత్మిక సంపద అని వీటిని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మౌలాలి డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీలో గల మహాలక్ష్మి అమ్మవారి ఆలయం23వ వార్షి కోత్సవం లో భాగంగా శనివారం ఆలయంలో శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజ రైన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మౌలాలి డివిజన్ కార్పొరే టర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్, ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, బీజేపీ నేత గున్నాల చంద్రశేఖర్ యాదవ్ హాజరైనారు. వేద పండితులు పూర్ణకుంభం తో అతిథులను ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికీ శాంతి కల్యాణం జరిపించారు.

**★'ఈటెల' కు...ఘన స్వాగతం..** ప్రశాంత్ నగర్ కాలనీకి తొలిసారిగా వచ్చిన ఎంపీ ఈటల రాజేందర్ కు స్థానికులు నుంచి ఘన స్వాగతం లభించింది. ప్రప్రథమంగా తమ కాలనీకి ఎంపీ రావడంతో కాలనీ వాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఎన్నో ఏళ్లుగా మా కాలనీలో ఎన్నో ఉత్సవాలు జరువుకుంటున్నాం, ఇంత పెద్ద నాయకుడు ఎప్పుడు మా కాలనీకి రాలే దని కాలనీ వాసులు ఎనలేని సంతోషాన్ని వ్యక్తం చేశారు. నాయకుడంటే ఇలా ఉండాలి, అనునిత్యం ప్రజలతో మమేకం కావాలని వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా వేదపండితులు ఈటెల రాజేందర్ కి త్వర లో ఉన్నత పదవి లభిస్తుందని ఆశీర్వచనం ఇచ్చారు.

**★పార్క్ స్థలాన్ని కాపాడాలని వినతి...** ప్రశాంత్ నగర్ కాలనీకి చెందిన పార్క్ స్థలా న్ని కబ్జాదారుల బారి నుంచి కాపాడాలని కాలనీ వాసులు, ఎంపీ ఈటల రాజేందర్ ను కోరారు. 30 ఏళ్లుగా తమ కాలనీలో ఈ సమస్య ఉందని, ఇది ఎవరూ పరిష్కరించ లేకపోతున్నారని వారు ఆవేదన వెలిబుచ్చా రు. దీనికి వెంటనే స్పందించిన ఎంపీ రాజేం దర్ మాట్లాడుతూ...మీరు వీలైనంత తొంద రగా నాకు ఈ సమస్య పూర్తి వివరాలు ఇవ్వండి, తప్పకుండా పరిష్కారం చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు

# ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా బిజెపి తిరంగా ర్యాలీ



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: భారత పరాక్రమానికి ప్రతీక ఆపరేషన్ సిందూర్ ఆ వీరవిజయాన్ని స్మరించుకుంటూ మన సైనికుల వీరత్వాన్ని, త్యాగాన్ని మనన చేసుకంటూ దేశవ్యాప్తంగా త్రివర్ణ శక్తిని చాటుతూ సాగుతోంది తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ తిరంగా ర్యాలీలో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు, డాక్టర్ కొరడాల నరేష్, రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి, కంటెస్టెడ్ కార్పొరేటర్స్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మియాపూర్ న్యూ కాలనీ శివాలయము నుండి స్వామి వివేకానంద విగ్రహాము వరకు ర్యాలీ పెద్ద ఎత్తున కొనసాగింది. పౌరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పూర్తి మద్దతు ఇచ్చారు.

## కూకట్ పల్లి ఏసిపిని అభినందించిన శక్తి పురం నేతలు




కూకట్ పల్లి మేజర్ న్యూస్: కూకట్ పల్లి ఏసీపీగా బాధ్యతలు చేపట్టిన రవి కిరణ్ రెడ్డిని శక్తి పురం వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అభినందించారు. ఇటీవల నూతనంగా కూకట్ పల్లి ఏసిపి గా వచ్చిన రవి కిరణ్ రెడ్డికి శక్తి పురం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సీరం జగ్గారావు, ప్రధాన కార్యదర్శి బండి మధుసూదన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు మహదేవయ్య, కొండారెడ్డిలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రవి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. శాంతి భద్రతల విషయంలో శక్తివచన లేకుండా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## -కాంగ్రెస్ సనత్ నగర్ నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ

అమీర్ పేట,మేజర్ న్యూస్: ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని కాంగ్రెస్ సనత్ నగర్ నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ అన్నారు.అమీర్ పేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రావు,మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరితో కలిసి డివిజన్ లోని బుద్ధనగర్లో శనివారం పర్యటించారు. స్థానికంగా నెలకొన్న రహదారులు, పారిశుధ్యం,నీటి సరఫరా,ప్రజా భద్రత వంటి సమస్యలను తెలుసుకున్నారు.వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు.అనంతరం మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండటమే కాకుండా వారి సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ నేతలకు కానీ, తనకు గానీ సమస్యలను తెలియపరిస్తే తగిన విధంగా స్పందిస్తామని హామీనిచ్చారు.ప్రజలకు జీవన ప్రమాణాలు పెంపొందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు.ఈ కార్రకమంలో టీపీసీసీ ఇంచార్జి రజనీకాంత్,



నాయకులు నవీన్ రాజ్,శంకర్ గౌడ్,బాబు రావు,ఆనంద్,శ్రీవేణి,పద్మావతి, భాస్కర్,వివేక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించు కోవాలని, నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధి జిల్లా పరిషత్ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో గత ఐదు రోజులుగా నిర్వహిస్తున్న వృత్యంతర శిక్షణ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాల పెంపుకై అవసరమైన అన్ని వసతులను వినియోగించుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు అవసరమైన విషయ పరిజ్ఞానంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థుల్లో పెంపొందించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులుగా మేము, విద్యార్థుల తల్లిదండ్రులు అందరం కలిసికట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ మండల విద్యాధికారి కృష్ణ, మండల్ రిసోర్స్ పర్సన్ రమేష్, ఉపాధ్యాయ ఉపాధ్యాయినిలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ వర్సిటీలో.. అంతర్జాతీయ పరిశోధనా

## కేంద్రం ఏర్పాటుకు 100 కోట్లు మంజూరు

## ఎస్సీ సబ్ ప్లాన్ నుంచి కేటాయింపు : వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): డా.బి.ఆర్. అంబేద్కర్ అంతర్జాతీయ పరిశోధనా కేంద్రం స్థాపన కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి శనివారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఉపకులపతి విశ్వవిద్యాలయ డైరెక్టర్లు, డీన్లు, అన్ని ఉద్యోగ సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరిశోధనా కేంద్రం ఆవశ్యకతను వెల్లడించారు. తమ ప్రతిపాదనలను ఆమోదించి నిధులు మంజూరు చేసినందుకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కు , ఇతర మంత్రులకు, అధికారులకు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. ఘంటా చక్రపాణి కృతజ్ఞతలు తెలిపారు.

## బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం వేడుకలు శనివారం పార్టీ కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ చేతుల మీదుగా కృష్ణ నగర్ ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ సొసైటీ, సాయి సహకార్ అనాథ ఆశ్రమంలో పండ్ల పంపిణి చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో ప్రజా సేవలో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చెయ్యాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వనికి మరింత బలం చేకూరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, బాలప్ప,నర్సింహా రావు ఎటిఎం, డివిజన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బండి సాయి గౌడ్, పూర్ణచందర్, మురళి, వీరబాబు, బుచ్చి రెడ్డి, మోటే శ్రీనివాస్, షాకీర్, గోపాల్, గుమస్తా మధు, జంగిర్, రిజ్వాన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.